

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్ధిపేట
ఆదివారం 19 నవంబర్ 2023

# సంగారెడ్డి జగ్గారెడ్డి సత్తా చాటేనా..?

## సంగారెడ్డి ప్రజల చూపు కమలం వైపు మళ్ళిందా ..?

## ప్రజల్లో అధికార పార్టీపై అనాసక్తి..!

## అంతర్మదనంలో హరీష్ రావు..?







నాయకులకు నేనున్నానంటూ...

# తాయిలాల భరోసా...?

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆయన అధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు..! బిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షునికి నమ్మిన బంటుగా ఉంటూవస్తున్నారు..! ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన మొదటిసారి ఎన్నికల్లో జగ్గారెడ్డి కంచుకోట ను బద్దలు కొట్టి సంగారెడ్డిలో విజయకేతనం ఎగరవేశారు.తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గుర్తు పుణ్యమో జగ్గారెడ్డి పూజల ఫలమో మళ్లీ జగ్గారెడ్డి జెండా సంగారెడ్డి ఖిల్లా పై రెపరెపలాడింది. ఇక ఈసారి అంటే ఈ నెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎవరిని ఆశీర్వదించనున్నారు. ఎవరి బలాలు, బలహీనతలు ఎంతెంత అసలు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల అంతర్మదనం ఏమిటి..? వీటన్నింటిపై మేజర్ న్యూస్ప్రత్యేక కథనం..! సంగారెడ్డి నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. సంగారెడ్డి,కంది,కొండాపూర్,సదాశివపేట మండలాలు ఉండగా సంగారెడ్డి పట్టణం సదాశివపేట పట్టణాలు మున్సిపాలిటీలు గా ఉన్నాయి.ఇక గ్రామీణ ప్రాంతాలు 81 ఉన్నాయి. మొత్తం నియోజకవర్గ ఓటర్లు 2,38,336 ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 1,18,265 మంది ఉండగా 1,20,037మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

వివరాలు 2లో

బీజేపీ-బిఆర్ఎస్ జెండాలు వేరైనా..

# ఎజేండా ఒక్కటే..!

- రఘునందన్ రావు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎక్కడ
- ముత్యంరెడ్డి చేసిన అభివృద్దె నేటికీ కనిపిస్తుంది
- అధికారపార్టీ నాయకులు అన్నానికి బదులు భూములు తింటున్నారు
- కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న





రాయపోల్/ దౌల్తాబాద్, మేజర్ న్యూస్: అధికార పార్టీ నాయకులు అన్నం తినడం మానేసి పేదల భూములు తినీటున్నారని కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు, రఘునందన్ రావు ఇద్దరు కలిసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని ఓడించడానికి కుట్రలు చేస్తున్నారని, దుబ్బాక ప్రజలు వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ రెండు సార్ల అధికారం లోకి వచ్చిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు, దళితులకు 3ఎకరాల భూమి ఇవ్వలేదు అని విమర్శించారు.

వివరాలు 2లో

## తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి.

- ఎన్నికల ప్రశాంత వాతావణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు.
- పటాన్ చెర్వు, గుమ్మడిదల, హత్నూర పోలీసు స్టేషన్స్, బోర్డర్ చెక్ పోస్ట్ ల శుక్రవారం తనిఖీ లలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్..



వివరాలు 2లో

## దుబ్బాకలో గెలిచేది బిజెపి పార్టీ

- టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమిటి
- మండలనికో అంబులెన్సు ఇవ్వలేని వైద్య మంత్రివి
- మంత్రి హరీష్ రావుకి రఘునందన్ రావు సవాల్



రాయపోల్/ దౌల్తాబాద్, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండల పరిధిలో కొనాయపల్లి, దీపాయం పల్లి, షేర్ పల్లి బంధారం, నర్సంపేట గ్రామాలలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం జరిగిన సభలలో మాట్లాడారు.దుబ్బాక అభివృద్ధి పై మొసలి కన్నీరు కారుస్తున్న మంత్రి హరీష్ రావు, దుబ్బాక కు రావాల్సిన నిధులను అడ్డుకున్న ప్రగతి నిరోధకుడని ధ్వజమేత్తారు.

వివరాలు 2లో

# ఎన్నికల విధుల్లో

## జాగ్రత్తగా వ్యవహరించండి

డిఐజి శాంత కుమార్ తుకారం ఐపీఎస్



వివరాలు 2లో

# సంగారెడ్డి జగ్గారెడ్డి సత్తా చాటేనా..?

## సంగారెడ్డి ప్రజల చూపు కమలం వైపు మళ్ళిందా ..?

## ప్రజల్లో అధికార పార్టీపై అనాసక్తి..!

*మొదటిపేజీ తరువాయి...*

అయితే ఈ నెల 30న సాధారణ ఎన్నికలు జరగనుండడంతో నాయకులు ఎవరి పద్ధతుల్లో వారు ఓటర్లకు చేరువయ్యేందుకు గ్రామస్థాయి,మండల స్థాయి నాయకులను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు పావులు కదుపుతున్నారు. గతంతో పోల్చుకుంటే ఈసారి కొత్త ఓటర్లు భారీగానే పెరిగారు.అయితే ఇంతకు ముందు కొంచెం లో విజయాన్ని దూరం చేసుకున్న అధికార పార్టీ ఈసారి ఎలాగైనా సంగారెడ్డిలో గెలవాలన్న దృఢ సంకల్పంతో కనిపిస్తుంది.అయితే అధికార పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ సదాశివపేటకు చెందిన వ్యక్తి ఇతనికి సొంత మండలంలో ఏమాత్రం ఆదరణ కనిపించడం లేదు గత ఎన్నికల్లో ఓటమి పాలు కావడంతో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేడు అనే ప్రచారం బలంగా ఉంది. పార్టీ కార్యకర్తలను సైతం పెద్దగా పట్టించుకోరు అన్న అపవాదు ప్రజల్లో ఉంది. ఇక మంత్రి హరీష్ రావు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నియోజకవర్గంలో మంత్రి పాల్గొనే ప్రచారాల లో నన్ను చూసి ఓటేయండి అంటూ హరీష్ రావు మాట్లాడడం చూస్తుంటే చింత ప్రభాకర్ పై నియోజకవర్గంలో వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రాంతాభిమానం ఏమైనా కలిసి వస్తుందా అంటే ఇదే ప్రాంతానికి చెందిన పులిమామిడి రాజు బి.జె.పి అభ్యర్థిగా సంగారెడ్డి నియోజకవర్గం నుండి బరిలో ఉన్నారు. సొంత మండలంలో ఇతనికి మంచి పట్టు ఉంది. దీంతోపాటు సంగారెడ్డిలో బి.జె.పి బలంగా ఉంది. సంగారెడ్డి పట్టణంతోపాటు అర్బన్ ప్రాంతంలో బి.జె.పి అంచనాలకు మించి ఉంది. దీంతో సంగారెడ్డి నియోజకవర్గంలో ఈసారి బి.జె.పి అభ్యర్థి ఊహించని పోటీ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. ఇటు అధికార పార్టీపై నియోజకవర్గంలో వ్యతిరేకత,ఇంకో వైపు కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి పై వ్యతిరేకత ఇరు పార్టీ ఓట్లను బి.జె.పి అభ్యర్థి గట్టిగా చీల్చే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్నారు. అయితే సంగారెడ్డి నియోజకవర్గంలో అధికార పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉన్నట్లు తెలుస్తుంది.ఇక కొండాపూర్,కంది మండలాల్లో అధికార పార్టీపై వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో చింత ప్రభాకర్ నెట్టుకు రావడం గగనమే అన్న చర్చ నియోజకవర్గ ప్రజలలో ఉంది.దీంతో కుల సంఘాలు,విద్యార్థిసంఘాలు,కార్మిక సంఘాలు,మహిళా సంఘాలతో అంతర్గతంగా చర్చలు జరుపుతున్నట్లు వినికిడి.ఒకవేళ చింత ప్రభాకర్ ఓటమిపాలైతే హరీష్ రావువే ఓటమికి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.ఎందుకంటే తనను చూసి ఓటు వేయాలి,అభివృద్ధికి తానే గ్యారంటీ అంటూ సంగారెడ్డి నియోజకవర్గ ఓటర్లకు ప్రచారాలు,రోడ్ షోలలో మంత్రి హరీష్ రావు చెప్పడమే కారణం.అంతే కాకుండా సంగారెడ్డి నియోజకవర్గాన్ని తన భుజస్కందాలపై వేసుకున్న మంత్రి హరీష్ రావు రాబోవు రోజుల్లో ప్రచారాన్ని ఎలా ముందుకు సాగిస్తారో వేచి చూడాలి.

### సంగారెడ్డిలోహస్త రేఖలు మారనున్నాయా ?

సంగారెడ్డి నియోజకవర్గం లో ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఎదురు గాలి వీస్తున్నట్లు తెలుస్తోంది.మొన్నటి వరకు ప్రజలకు నియోజకవర్గానికి దూరంగా ఉంటూ వస్తున్న జగ్గారెడ్డి పై సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఉన్నట్లు తెలుస్తుంది.గత మూడున్నర సంవత్సరాల నుండి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు ఆయనపై తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి జరిగే సాధారణ ఎన్నికల్లో ఆయన బరిలో నుండి తప్పుకొనున్నారా అన్న ప్రశ్న తలెత్తింది.కానీ కాంగ్రెస్ పార్టీ బీఫాం అందుకుని అందరి ప్రశ్నలకు సమాధానం చెప్పేశారు.ఎప్పుడు దూకుడుగా ఉండే ఈ సంచలనాల నాయకుడు ఇప్పుడు ప్రచారంలో సైతం తన మార్క్ స్టైల్ లేకుండానే నిశ్శబ్దంగా కనిపిస్తున్నారు.ప్రచారంలో ఆయన భార్య,కూతురు, కుమారుడు,చురుకుగా పాల్గొంటున్నారు.అయితే అసలు విషయానికి వస్తే మొన్నటి వరకు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల్లో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పై వ్యతిరేకత ఉంది.అయితే నామినేషన్ల పర్వం ముగిసి అభ్యర్థులు ఎవరెవరు ప్రజలకు అర్థమైంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలత కనిపిస్తున్నా సంగారెడ్డిలో జగ్గారెడ్డికి కలిసి రాకపోవచ్చు అని తెలుస్తుంది.అధికార పార్టీ అభ్యర్థిపై ప్రజలు సుము కంగా లేకపోవడం నియోజకవర్గ ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుంది. సంగారెడ్డికి మెడికల్ కాలేజ్ తేవడానికి జగ్గారెడ్డి కృషి చేసినా జగ్గారెడ్డి కృషి ఇక్కడ ఫలించకపోవడం, మెడికల్ కాలేజ్ ఘనత హరీష్ రావు ఖాతాలోకి వెళ్లడంతో ప్రజల్లో ఆయనపై ఉన్న వ్యతిరేకత బహిర్గతమవుతుంది. ఇవన్నీ కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డికి ప్రతికూల అంశాలు.కాగా అధికార పార్టీ అభ్యర్థి చింత ప్రభాకర్ పై అధికారంలో ఉన్న బీ.ఆర్.ఎస్ పై వ్యతిరేకత బి.జె.పి అభ్యర్థికి సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఈసారి అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.దీంతో సంగారెడ్డి నియోజకవర్గంలో త్రికోణ పోటీ నెలకొంది. అందులో విజయం ఎవరిని వరించనుందో చూడాల్సిందే.

**అధికార పార్టీపై అనాసక్తి..! తాయిలాల ఎరతో లాగేయత్నం..!**

సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో అధికార పార్టీపై అసంతృప్తి పెరిగిపోవడంతో ఆ పార్టీ అభ్యర్థి ప్రచారాలకు ప్రజలు పెద్దగా స్పందించడం లేదని చర్చ వినిపిస్తుంది.దీంతో మున్సిపాలిటీలు, గ్రామస్థాయిలో మంచి పట్టున్న నేతలను ఎలాగైనా తమ వైపు లాగాలనే ఉద్దేశంతో తాయిలాల ఎరవేస్తున్నట్లు వినికిడి ఒకవేళ సంగారెడ్డిలో అధికార పార్టీ అభ్యర్థి ఓడిపోతే హరీష్ రావు రాజకీయ ప్రతిష్టకు భంగం కలగనుందన్న ఉద్దేశంతో ఉన్న అధికార పార్టీ నేతలు ద్వితీయ స్థాయి నాయకత్వం గ్రామీణ స్థాయి పట్టణ నేతల లిస్ట్ తయారు చేసే పనిలో నిమగ్నమైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ప్రచారం జోరందుకోనుంది ఈ లోపు వీలైనంత మంది నేతలను తమ వైపు లాగి సంగారెడ్డి ఖిల్లా పై బీ.ఆర్.ఎస్ జెండా ఎగరవేయాలి అన్న ఆలోచనతో ఉన్న మంత్రి హరీష్ రావు ప్రయత్నాలు ఎంత మేరకు సఫలం అవుతాయో చూడాల్సిందే. ఇక కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి రంగంలోకి దిగితే ఆరోపణలు, ప్రత్యారోపణలతో ప్రచారాలు జోరుగా సాగనున్నాయి.ఇక సంగారెడ్డి నియోజకవర్గంలో ఎవరి సత్తా వారు చాటుకొని గెలిచేది ఎవరో వేచి చూడాలి.

# బీజేపీ-బీఆర్ఎస్ జెండాలు వేరైనా.. ఎజేండా ఒక్కటే..!

*మొదటిపేజీ తరువాయి...*

కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న

అధికార పార్టీ కి చెందిన నాయకులు పేదల భూములను ఆక్రమించి వారిని అక్రమ కేసులలలో ఇరికిస్తున్నారని మండిపడ్డారు. బి ఆర్ ఎస్ నాయకులు అన్నం తినడం మానేసి పేదల భూములు తింటున్నారని వారికీ ఓటుతో సరైన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ- బి ఆర్ ఎస్ జెండాలు వేరైనా వారి అజెండా ఒక్కటేనని, లిక్కర్ కేసులో కల్వకుంట్ల కవిత ఇంకా ఎందుకు అరెస్ట్ కాలేదో ప్రజలు గమనించాలని కోరారు. ఉప ఎన్నికలలో గెలిచినా రఘునందన్ రావు ముంపు బాధితులకు న్యాయం చేయలేదని, దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక కు పబ్బులు తెచ్చే వాళ్ళు కావాలా, విద్యాలయాలు తెచ్చేవాళ్ళు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రం లో చెరుకు ముత్యంరెడ్డి తెచ్చిన మాడల్ స్కూల్, కస్తూరిబా స్కూల్, జూనియర్ కాలేజీ లు ఉన్నాయని, ఇప్పటివరకు డిగ్రీ కాలేజీ తేవడం చేతకాని నేతలు ఎందుకని అన్నారు. ప్రస్తుత ఎంపీ దుబ్బాక ఆత్మ గౌరవాన్ని సిద్దిపేట కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. రావు లను నమ్ముకుంటే దుబ్బాక కు ఏమి రావని, కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. యువత కు జాబులు రావాలన్న, పేదలకు న్యాయం జరగాలన్న కాంగ్రెస్ గెలవని పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫోస్టో వచ్చిన తరువాత బి ఆర్ ఎస్ -బీజేపీ నాయకులకు నిద్ర పట్టడం లేదని, అందుకే కాంగ్రెస్ ని టార్గెట్ చేసి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే కాంగ్రెస్ ను విమర్శించ కుండా నియోజకవర్గనికి మీరు ఏం చేసారో చేప్పి గెలవాలని ఎంపీ, ఎమ్మెల్యే లకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు తాజా మాజీ పార్టీ అధ్యక్షులు దశరథ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ మాజీ ఎంపీటీసీ గొడుగుపల్లి స్వామి ఆంజనేయులు గౌడ్ రాజు ఎర్రయ్య ఏసు మల్లారెడ్డి లాలు పడాల మల్లేశం సూరంపల్లి యాదగిరి స్వామి కాసిం ఉప్పరపల్లి శ్రీధర్ గౌడ్ తో పాటు ఆయా గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్నికల విధుల్లో

## జాగ్రత్తగా వ్యవహరించండి



*మొదటిపేజీ తరువాయి...*

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; శాసనసభ ఎన్నికలను నిష్పక్షపాతంగా పారదర్శకతతో జాగ్రత్త గా వ్యవహరించాలని జిల్లా పోలీస్ పరిశీలకులు డిఐజి శాంత కుమార్ తుకారాం ఐపీఎస్ సూచించారు శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఎస్ పి రోహిణి ప్రియదర్శిని తోపాటు ఆయన పరిశీలించారు సిబ్బంది పనితీరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు ఎన్నికలను నిష్పక్షపాతంగా పారదర్శకంగా గత ఎన్నికలు మాదిరిగానే ఈసారి కూడా పోలింగ్ శాతం పెరిగే విధంగా ప్రజలు చైతన్యంగా ఉండేలా చూడాలన్నారు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసులు వ్యవహరించాలని ఓటు హక్కును అందరు వినియోగించుకునేలా చూడాలన్నారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జాగ్రత్త వహించాల్సిన అవసరం పోలీసులపై ఉందన్నారు వారి వెంట ఎస్ బి సి ఐ సందీప్ రెడ్డి ఎం టి ఆర్ ఐ నాగేశ్వరరావు ఉన్నారు.

# తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి.

**పటాన్ చెర్వు, గుమ్మడిదల, హత్నూర పోలీసు స్టేషన్స్, బోర్డర్ చెక్ పోస్ట్ ల శుక్రవారం తనిఖీ లలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్..**

*మొదటిపేజీ తరువాయి...* సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెర్వు, గుమ్మడిదల, హత్నూర పోలీసు స్టేషన్ ల పరిధిలో గల వివిధ సమస్యాత్మక పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ రూట్స్, బోర్డర్ చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పోలింగ్ డే రోజు ఉండవలసిన అన్ని రకాల వసతుల గురించి, ఆ పోలింగ్ లొకేషన్ లో గల ట్రబుల్ మాంగర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అక్రమ మద్యం, డబ్బు మరియే ఇతరములు ఎన్నికలను ప్రభావితం చేసే, ప్రలోభాలకు గురిచేసే వస్తువుల అక్రమ రవాణాకు తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని యస్,హెచ్,ఒ, లకు సూచనలు చేశారు.

# దుబ్బాకలో గెలిచేది బిజెపి పార్టీ

**– మంత్రి హరీష్ రావుకి రఘునందన్ రావు సవాల్**

*మొదటిపేజీ తరువాయి...* ఎమ్మెల్యే నిధుల కింద రెండు సంవత్సరాలనుండి 10 కోట్ల నిధులు వస్తే రఘునందన్ రావు కి పేరు వస్తుందని అడ్డుకొని, దుబ్బాక అభివృద్ధి కి ఆటంకం కలిగించి ఇప్పుడు ఎన్నికలలో వచ్చి కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు కోళ్లగొట్టడానికి వస్తున్నారని మండిపడ్డారు. దౌల్తాబాద్, ఇండస్ట్రియల్ దావఖానాలకు 24గంటల వైద్యం అందేలా డాక్టర్ లను నియమనించలేని మంత్రివి, పేదప్రజల కోసం మండలానికో అంబులెన్సు ఇవ్వలేని మంత్రి రఘునందన్ రావు ఏం చేసాడని ప్రశ్నించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. కేంద్రం ఎంపీ లకు పార్టీలతో సంబంధం లేకుండా సంవత్సరానికి 5కోట్ల నిధులు ఇస్తుందని,8 సంవత్సరాలనుండి 40 కోట్ల రూపాయలు కొత్త ప్రభాకర్ రెడ్డి ఏం చేసాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. కుల సంఘ భవనాల పేరుతో కులాల మధ్య వైరం పెంచి ఓట్లు వేయించుకోవాలని కుట్ర పన్నుతున్నారని, దుబ్బాక ప్రజలు మీ కుట్రలు తిప్పి కొడుతారని హెచ్చరించారు. రఘునందన్ రావు గెలిచిన తరువాత ముళ్ళుకట్టే పట్టి పొడిస్తేనే దుబ్బాక బస్టాండ్, హాస్పటల్, రోడ్లు వచ్చాయని పేర్కొన్నారు. కొడంగల్ కొట్టి వచ్చిన దుబ్బాక ఒక లెక్కన అని విర్ర విగిన హరీష్ రావు కి దుబ్బాక ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని ఐనా మళ్ళీ వచ్చి కొత్త నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావు కి నిజాయతి వుంటే ఆయన ఆస్తులపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. దౌల్తాబాద్ మండలాన్ని దళారుల చెరలో నుండి విడిపించాలంటే పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. దౌల్తాబాద్ మండలంలో ఇద్దరు దళారులు మొపైనారు. తెలంగాణ రాక ముందు బైక్, బిల్డింగ్ లేని వాళ్లకు ఈ రోజు కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయాని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్లో వాళ్ళు వెళ్తేనే పంచాయితీలు జరుగుతాయాని, లేదంటే ఆగిపోతాయని ప్రచారం జరుగుతుందని, పోలీసులు అధికార పార్టీ నాయకులకు వత్తసు పలకడం మానుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమం లో ప్రాణాలు అర్పించిన అమరుడు పోలీస్ కిష్టయ్య స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలా పేరుతో వస్తుందని ప్రజలు నమ్మి మోసపోవద్దని సూచించారు. దుబ్బాక లో 40 సంవత్సరాలనుండి కాంగ్రెస్ ఒక్క సారి మాత్రమే గెలిచిందని అన్నారు. రేషన్ కార్డు ఇవ్వనోళ్లు, డబుల్ బెదురూమ్ లు ఇవ్వని వాళ్ళు ప్రచారానికి వస్తే నీలాదియాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల గొంతుకగా కొట్లాడుతున్న రఘునందన్ రావు ని మరో సారి ఆశీర్వదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# Format C-1

(For candidate to publish in Newspapers,TV)

**Declaration about Criminal cases:**

(As per the judgment dated 25th September,2018 of the Hon'ble Supreme Court in WIP(Civil) No.536 of 2011 ( Public Interest Foundation &Ors. Vs Union Of India & Anr,)

Name and address of Candidate : **NEELAM @ NILAM MADHU**

Name of Political Party : **BAHUJAN SAMAJ PARTY**

Name of Election : **General Legislative Assembly Election 2023**

Name of Constituency : **040- PATANCHERU**

**I NEELAM @ NILAM MADHU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents**

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of the court | Case no. and dated | Status of case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) | |
|---|---|---|---|---|---|
| 1. | Hon'ble JFCM at Sangareddy | FIR No 477/2023 PS - Ameenpur | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Constable On 30th Sep 2023 at 10.30 am Neelam Madhu with 35 members took procession without permission |
| 2. | Hon'ble JFCM at Sangareddy | FIR No 691/2023 PS - Patancheru | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Head Constable that on 30th Sep 2023, Neelam Madhu and Associates gathered at Mythri Ground and moved under rally through National High Way - 65 firing Crackers. |
| 3. | Hon'ble JFCM at Sangareddy | FIR No 85/2023 PS - Jinnaram | Investigation stage | Section 147, 148, 109, 452, 324, 306/511 r/w Section 149 of IPC | Kummari Prabhakar complained that Neelam Madhu Mudiraj abused him and threatened with dire consequences. |
| 4. | Hon'ble JFCM at Sangareddy | FIR No 284/2023 PS - Patancheru | Investigation stage | Section 120B, 420, 468, 471, 447, 427, 506 r/w Section 34 of IPC | Dispute between the Directors of yoga sai Health Resources. No direct allegation against Neelam Madhu, Complainant claims that local sarpanch Neelam Madhu is involved |
| 5. | Hon'ble JFCM at Sangareddy | FIR No 191/2023 PS - Patancheru | Investigation stage | Section 188, 290 of IPC and Section 3 of PDPP Act | For displaying the banner on National Highway 65 causing hindrance to the flowing traffic |
| 6. | Hon'ble JFCM at Sangareddy | FIR No 192/2023 PS - Patancheru | Investigation stage | Section 143, 332, 506, 188, 109 r/w Section 149 of IPC | Obstructing the removal of Flexies and Hoardings which were placed beside the road of Patacheru to Isnapur |
| 7. | Hon'ble JFCM at Sangareddy | FIR No 338/2022 PS - Patancheru | Investigation stage | Section 420, 406, 120B, 447 of IPC | Complaint filed disputing the authority of execution of Sale Deed in favour of Neelam Madhu |
| 8. | Hon'ble JFCM at Sangareddy | FIR No 149/2022 PS - Patancheru | Investigation stage | Section 120B, 420, 406, 504, 416, 423, 464, 471, 506 r/w Sec 34 of IPC | Complainant P. Venugopal disputed the Authority of another Director for selling the Plot in favour of Neelam Madhu. |
| 9. | Hon'ble JFCM at Sangareddy | FIR No 687/2021 PS - Patancheru | Investigation stage | Section 420 of IPC | Sale of Plot to Neelam Madhu by Bhasker Reddy, subsequently Neelam Madhu sold the same to others. In Charge Sheet Neelam Madhu's name is excluded as "no case against him" |
| 10. | Hon'ble JFCM at Sangareddy | FIR NO 376/2021 PS - Patancheru | Investigation stage | Section 447, 427, 504 & 506 of IPC | Alleged that she came to know that Neelam Madhu occupied the Plot and found some constructions |

**(B) Details about cases of conviction for criminal offeces**

| Sl. No. | Name of the court and Date(s) of order(s) | Descriiption of offence(s) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Nil | Nil | Nil |

# సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

## ముఖ్య అతిధిగా పాల్గొన్న కర్ణాటక ఎమ్మెల్యే శ్రీ ప్రభుచౌహాన్



సదాశివపేట మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పులిమామిడి రాజు ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హల్ బసవసేవా సదన్లో జరగగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే ప్రభుచౌహాన్ మరియు మహారాష్ట్ర జడ్పీ చైర్మన్ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హాజరై కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతు గౌరవ దేశ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలో భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందనన్నారు. తెలంగాణ రాష్ట్రములో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని కుటుంబ పాలన వలన కేవలం వారి కుటుంబ సభ్యులు మాత్రమే డెవలప్ అయ్యారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే సముచిత స్థానం కల్పించారనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ ఎక్కువ మొత్తంలో బీసీలకు టికెట్లు కేటాయించడం జరిగిందని అలాగే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం జరిగిందన్నారు. కార్యకర్తలను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ మోడీ గారి ఆధ్వర్యంలో రేపు రాబోయే మేనిఫెస్టోలో రైతులకు మహిళా మణులకు అత్యంత ఉపయోగకరమైన బిజెపి గ్యారంటీలు పథకాలు ఉన్నాయని ప్రతి ఒక్క కార్యకర్త నియోజవర్గంలో కష్టపడి పని చేస్తూ గడపగడప తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధుల గురించి వివరిస్తూ అలాగే మన అభ్యర్థి పులిమామిడి రాజు చేసిన సామజిక సేవా కార్యక్రమాల గురించి కూడా వివరిస్తూ సంగారెడ్డి నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు గారి విజయానికి కృషి చేయాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణ వర్ధన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట, చంద్ర శేఖర్ , మెదక్ పార్లమెంటు సభ్యులు కోవూరి సంగమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, త్రీమెన్ కమిటీ మెంబర్ యం.విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వేణు మాధవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మంతు రెడ్డి, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్ మందుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మణిక్ రావు సీనియర్ నాయకులు పోల వెంకట్, ఓబీసి మోర్చ కార్యదర్శి శ్రీశైలం యాదవ్, జిల్లా అధికార ప్రతినిథి రవీందర్ రెడ్డి నియోజకవర్గ భూతు అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం పై నుండి జారిపడి మహిళ మృతి



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనం పై నుండి జారిపడి మహిళ మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ని కాయిదంపల్లి గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ మండలం అభ్యంద గ్రామానికి చెందిన దొండి తుకారం తన భార్య నిర్మల 23 ఇద్దరు పిల్లలతో కలిసి ద్విచక్ర వాహనం పై హైదరాబాద్ నుండి స్వగ్రామానికి వెళుతుండగా కాయిదంపల్లి గ్రామ శివారులోకి రాగానే అతని భార్య యొక్క స్కార్ఫ్ బైకు వెనక చక్రంలో చుట్టుకోవడంతో ఆమె బైక్ పై నుండి జారీ రోడ్డుపై పడింది. దీంతో తలకు బలమైన గాయం కావడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందగా.. 18నెలల చిన్నారి కి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై మృతురాలి భర్త తుకారాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బీఆర్ఎస్‌లో చేరిన ఆటో యూనియన్ సభ్యులు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు,మండలంలోని వడ్లూర్ గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా.శనివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొనారు.

# సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి

## ముఖ్య అతిధిగా పాల్గొన్న కర్ణాటక ఎమ్మెల్యే ప్రభుచౌహాన్





సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సదాశివపేటలోని స్థానిక ఫంక్షన్హాల్ బసవసేవా సదన్లో జరగగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే ప్రభుచౌహాన్ మరియు మహారాష్ట్ర జడ్పీ చైర్మన్ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హాజరై కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతు దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్రములో కెసిఆర్ కుటుంబ పాలన కొన సాగుతుందని కుటుంబ పాలన వలన కేవలం వారి కుటుంబ సభ్యులు మాత్రమే డెవలప్ అయ్యారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే సముచిత స్థానం కల్పించారని తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ ఎక్కువ మొత్తంలో బీసీలకు టికెట్లు కేటాయించడం జరిగిందని అలాగే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం జరిగిందన్నారు కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మోడీ గారి ఆధ్వర్యంలో రేపు రాబోయే మేనిఫెస్టోలో రైతులకు మహిళా మణులకు అత్యంత ఉపయోగకరమైన బిజెపి గ్యారంటీలు పథకాలు ఉన్నాయని ప్రతి ఒక్క కార్యకర్త నియోజవర్గంలో కష్టపడి పని చేస్తూ గడపగడప తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధుల గురించి వివరిస్తూ అలాగే మన అభ్యర్థి చేసిన సామజిక సేవా కార్యక్రమాల గురించి కూడా వివరిస్తూ సంగారెడ్డి నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు గారి విజయానికి కృషి చేయాలని పేర్కొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణ వర్ధన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట, చంద్ర శేఖర్ , మెదక్ పార్లమెంటు సభ్యులు కోవూరి సంగమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, త్రీమెన్ కమిటీ మెంబర్ యం.విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వేణు మాధవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మంతు రెడ్డి, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్ మందుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మణిక్ రావు సీనియర్ నాయకులు పోల వెంకట్, ఓ బీ సి మోర్చ కార్యదర్శి శ్రీశైలం యాదవ్, జిల్లా అధికార ప్రతినిథి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సారా కృష్ణ, గీతా సెల్ అధ్యక్షులు కృష్ణ గౌడ్ , మండల అధ్యక్షులు అంబదాస్, కొండాపూర్ మండల అధ్యక్షులు సాయి కుమార్ , హరీష్ నామ, వివిధ గ్రామాల బీజేపీ నాయకులు మరియు పీమ్ ఆర్ యువసేన నాయకులు హరీష్, రాగం అనిల్, రవికుమార్, సురేష్, రవి, శ్రీనివాస్, నందు, పరమదాసు, గుణాకర్,బస్వరాజ్ వెంకట్, చిన్న, సాయి, రామన్న, అంజనేలు, సురేష్, భువన్, శ్రీకాంత్, మాణిక్యం, శ్రీనివాస్, వేణు, నాగ రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# బిజెపి ముమ్మర ప్రచారం




సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి క్సరోడ్డు లో బీజేపీ నాయకుడు బొట్టు వెంకన్న ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజన్నగారికి మద్దత్తుగా గడప గడపన మహిళామణులు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నియోజకవర్గంలొ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసినటువంటి ఫుల్ మామిడి రాజును భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలొ వార్డు బీజేపీ నాయకులు మరియు మహిళా మణులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్

- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ఝరాసంగం బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం





ఝరాసంగం,మేజర్ న్యూస్: రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు పాటుపడుతూ వ్యవసాయం,దాని అనుబంధ రంగాల అభివృద్ధి, ప్రాధాన్యతనిస్తూ రైతు బాంధవుడిగా నిలిచిన సీఎం కేసీఆర్ ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఝరాసంగం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం,గ్రామాల ఎన్నికల ఇంచార్జ్ నరసింహ గౌడ్ కోరారు. శనివారం ఝరా సంగం మండలంలోని వనంపల్లి, భోజన తండా గ్రామపంచాయతీ పరిధిలోని తండాలు, బర్దీపూర్, పొట్టిపల్లి, ఝరా సంగం, కుప్పానగర్, జీర్లపల్లి, గుంత మర్పల్లి తదితర గ్రామాలలో జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావును భారీ మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని వారు తమ అనుచరులతో ఇంటింట ప్రచారం చేశారు. వ్యవసాయ పెట్టుబడి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'రైతుబంధు' పథకంతో రైతులకు ఆర్థికంగా చేయూతనిస్తూ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మిన ఏకైక సీఎం కేసీఆరేనని వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని వారు తెలిపారు. స్థానికేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్కు ఎట్టి పరిస్థితులలోను ఓటు వేయకూడదని వారు ప్రజలకు నొక్కి చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వారు ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, ఝరాసంగం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్,ఎంపీటీసీ రాజు, వనంపల్లి సర్పంచ్ చిన్న సంగయ్య, నాయకులు కృష్ణ, నర్సింలు పాటిల్, జి.నర్సింలు, లక్ష్మణ్ యాదవ్, సిద్ధన్న పటేల్ మొగులయ్య, విద్యాసాగర్,సురేందర్, శివన్న, సంగన్న, బషీర్ మక్షుద్ ,వినోద్ రావు, బాల్ రాజ్, రమేష్ కిషన్, భోజ నాయక్, గణేష్ ఆయా గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్‌కు ఘన స్వాగతం..



బెజ్జంకి,సూర్యన్యూస్: కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరవుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి,జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకుడు అద్దంకి దయాకర్ కు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్,పలువురు నాయకులు శనివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామం వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికారు. కాసాని నర్సయ్య,పులి సంతోష్,డీసీసీ అధికార ప్రతినిధి స్వామి,నాయకులు శ్రీకాంత్ రెడ్డి,ప్రశాంత్ కుమార్,మల్లికార్జున్,రాము,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకునికి పట్టం కట్టండి..

## అందుబాటులో లేని నాయకునికి ఇంటికి పంపండి..

సంగారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారం.



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని వివిధ వార్డులో చింతా ప్రభాకర్ కు ప్రజలు మంగళహారతులు , పూల వర్షంతో , డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో పెద్ద ఎత్తున మహిళలు ,యువకులు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడికి ఓటు వేయాలని ప్రజలను చింతా ప్రభాకర్ కోరారు. నా ప్రాణం ఉన్నత వరకు ప్రజల మధ్య ఉంటా. ఓటు వేసే విషయంలో ప్రజలు ఆలోచించి వేయాలి. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బొంగుల విజయ లక్ష్మి రవి , ముకీమ్ ,పట్నం మాణిక్యం , రాజేందర్ , నరహరి రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హకీమ్ ,టౌన్ ప్రసిడెంట్ ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు,మైనార్టీ టౌన్ ప్రసిడెంట్ షేక్ అంజాద్ ,వివిధ వార్డుల కౌన్సిలర్లు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# విద్యార్థుల్లో ఉత్తమ సద్గుణాలు ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి

- ప్రిన్సిపల్, కో ఫౌండర్ స్మిత భోగరాజు
- జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో చరణ్ స్పర్శ్, బ్లైండ్ ఫోల్డెడ్ కార్యక్రమాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ ఎంఈఓ విజయ గారు









జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల డైరెక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం చరణ్ స్పర్శ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్, కో ఫౌండర్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపల్ డి.నాగమణి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలను కడిగి విద్యార్థులు పూజించారు. తల్లిదండ్రుల కళ్ళకు గంతలు కట్టి తమ పిల్లలను స్పర్శతో గుర్తించే ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంఈఓ విజయ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మెదక్ ఎంఈఓ విజయ గారు మాట్లాడుతూ... పెద్దలపట్ల గౌరవ మర్యాదలను నేర్పే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. క్రమశిక్షణ నడవడిక సద్గుణాలను కలిగి ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ కో ఫౌండర్, ప్రిన్సిపల్ స్మిత భోగరాజు మాట్లాడుతూ... విద్యార్థుల్లో తల్లిదండ్రుల పట్ల వినయ విధేయతలు పెద్దలపట్ల గౌరవం వంటి అంశాలను తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదింటి వధువుకు పుస్తే మట్టెలు బహుకరణ

సిద్దిపేట మేజర్ న్యూస్ ప్రతినిధి ; సిద్దిపేట పద్మశాలి సమాజం అధ్యక్షుడు కాముని రాజేశం ఆదేశాను సారం సిద్దిపేట పట్టణనీ ప్రశాంత్ నగర్ కు చెందిన బొజ్జ మణెమ్మ – శ్రీనివాస్ దంపతుల ద్వితీయ పుత్రిక మహేశ్వరి వివాహానికి పెండ్లి కుమార్తె తల్లి దండ్రులకు కాము ని నగేశ్ ధర్మపత్ని రమాదేవి పుస్తే మట్టెలు అందజేశారు. నిరుపేదలకు సేవా చేయడంలో చాలా తృప్తి ఉంది అన్నారు . ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్ పద్మశాలి సమాజం సెక్రెటరీ మాదాసు సత్యం పెండ్లి కుమార్తె తల్లి దండ్రులు బంధువులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ను ఉల్లగించిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పై కేసు నమోదు చేయండి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన- డాక్టర్ వీరన్న



అందోల్ మేజర్ న్యూస్ : అందోల్ బి ఆర్ ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్ ప్రచారం ప్రజలకు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, ఎన్నికల కమిషనర్ ఆదేశాలను ఉల్లంఘించారంటూ అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని మునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహ ఏజెంట్ డాక్టర్ అద్దంకి వీరన్న శనివారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 17వ తేదీన మునిపల్లి మండలం పిల్లోడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్రాంతి కిరణ్‌ను స్థానికులు పలు సమస్యలపై ప్రశ్నించడంతో, సమాధానం చెప్పకపోవడంతో ఆయన ప్రచారాన్ని సైతం అడ్డుకున్నారని ఆయన వీరన్న తెలిపారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్ ఆదే గ్రామంలో భైఠాయించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్‌పై వ్యక్తిగత దూషణలను చేశారన్నారు. క్రాంతి కిరణ్ చేసిన ప్రసంగం ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉందని, ప్రజల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఆయన మాటాలు ఉన్నాయన్నారు. క్రాంతి కిర ణ్ మాటాలు ఎన్నికల నిబంధనలకు పూర్తిగా విరుద్దంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లఘించిన క్రాంతి కిరణ్‌పై చర్యలు తీసుకొవాలని మునిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చే యడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సీఐ, డీఎస్పీ కార్యాలయాలకు ఫిర్యాదు పత్రాన్ని పంపించామన్నారు. క్రాంతి కిరణ్‌పై మునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయాన్ని జిల్లా ఎస్పీకి వాట్సాఫ్ ద్వారా పంపించామని, ఆయన స్పందించారని విచారణ చేపట్టి చట్టారిత్యా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు ఆయన తెలిపారు.

# ఆశీర్వదించి ఆదరించండి మీ అమూల్యమైన ఓటు చేయి గుర్తుకు ఓటు వేయండి దామోదర్ రాజనర్సింహ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలం, సింగితం గ్రామంలో సిడబ్ల్యూసి సభ్యులు అందోల్ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రాజనరసింహ ఎన్నికల ప్రచారం శనివారం నాడు ముమ్మరంగా నిర్వహించారు మండల పరిధిలోని సింగీతం ఎన్కేపల్లి ఔరంగానగర్ కోడూరు హస్నాబాద్ వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అనంతరం వారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు వాగ్దానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది 1. మహాలక్ష్మి పథకం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెలా రుపాయలు 2,500. పేద మహిళలకు కేవలం 500కే వంట గ్యాస్ సిలిండర్. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం 2. రైతు భరోసా : ప్రతిఏటా రైతులతో సహా కౌలు రైతుకు రూ.15 వేలు. వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు. వరికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. 3. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 4. గృహజ్యోతి పథకం గృహజ్యోతి పథకం కింద పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 5. చేయూత పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రపాయలు 10 లక్షల ఆరోగ్య బీమా. చేయూత కింద నెలకు రూ.4 వేల పింఛన్ 6. యువ వికాసం యువ వికాసం కింద కళాశాల విద్యార్థుల కోచింగ్ ఫీజు కోసం రూ.5 లక్షల వరకు సాయం చేయడం జరిగిందని దామోదర్ రాజనర్సింహ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు మీయొక్క ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈయొక్క మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా తీన్మార్ మల్లన్న ప్రచారం





దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా శనివారం రాత్రి మిరు దొడ్డిలో ఎన్నికల ప్రచారం రోడ్ షో నిర్వహించారు.దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ ప్రజలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉందని మల్లన్న తెలిపారు.. దుబ్బాక గడ్డలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగమేష్ గౌడ్



టేక్మాల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేల్పు గోండ గ్రామంలో టేక్మాల్ మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు ప్రజల నుంచి మంచి స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యాన్ని సాధిస్తామని ప్రజలు బరోసానిచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ ఎన్ఎస్ యు ఐ మండల అద్యక్షులు ఆడివయ్య వేల్పుగొండ గ్రామా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు పికె రాజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్రహం యువ నాయకులు నర్సింలు యోగేందర రాములు సాయిలు మల్లేశం నర్సింలు యోహన్ రాజు సాయిలు బెతయ్య వెంకటేష్ సంగయ్య కిష్టయ్య వెంకటేశం సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు



మునిపల్లి మేజర్ న్యూస్ : శాసనసభ ఎన్నికల్లో విశ్వకర్మ సంఘం సభ్యులు సంపూర్ణ మద్దతు తెలిపారు. శనివారం సంపూర్ణ మద్దతుతో పాటు మండల విశ్వకర్మ సంఘం తరుపున తమ వంతు సహకారంగా ఎన్నికల ఖర్చు కోసం కొంత నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు జగదీశ్వరచారి, ఉపాధ్యక్షుడు అంతారం శేఖర్, నాయకులు మధుసూదన్, నరేందర్ చారి, విశ్వనాథం, మల్లికార్జున్ తో పాటు 50 మంది విశ్వకర్మలు ఉన్నారు. అనంతరం మండల పరిధిలోని భూసారెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఎంపిటీసి వెంకట్ రాములు అందోల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రాజనర్సింహాను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రమైన మునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దామోదర్ రాజనర్సింహా కాంగ్రెస్ పార్టీ కాండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా క్రుషి చేస్తా



జహీరాబాద్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తన సేవలను గుర్తించి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పదవి కట్టబెట్టిన జిల్లా పార్టీ డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డికి ప్రత్యేకంగా మండల ఎంపిటిసిల ఫోరం అద్యక్షుడు మల్లన్న పాటిల్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లన్న పాటిల్ మాట్లాడుతూ ప్రజా సేవకే నా జీవితం అంకితం చేస్తానని, ప్రజాస్వామ్యంలో ప్రజల కష్ట, సుఖాలు తెలుసుకొని నిత్యం ప్రజల్లో ఉంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠిత కొరకు మరింత బలోపేతం చేసి అధికారమే లక్ష్యంగా కార్యకర్తలతో కలిసిన పనిచేస్తానని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన మల్లన్న పాటిల్ కు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ. చంద్రశేఖర్ శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతిని పారద్రోలి... అభివృద్ధి చేస్తా

● టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం ● నియోజకవర్గంలో కనీస వసతులు కరువు
● కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం సంపూర్ణ సమగ్ర అభివృద్ధి జరుగుతుంది ● కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలో అవినీతిని పార్రదోలి.. అభివృా ఎద్ధి పథంలోకి తీసుకొస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు.శుక్రవారం ఫతే నగర్ డివిజన్ భరత్ నగర్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ పాదయాత్ర ప్రారంభించారు . ఈ సందర్భంగా బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ భరత్ నగర్, పతేనగర్ లలో చాలా సమస్యలు ఉన్నాయి అని అన్నారు. వితంతువులకు, వృాఎద్దులకు పెన్షన్ రాలేదు అన్నారు. విద్యార్థులు పై చదువులకొరకు డబ్బులు లేక కూలిపనికి, కంపెనీ పనులకు పోతున్నారనీ ఆరోపించారు. పదేళ్ల వీరస్వామి లో కూకట్ పల్లి అభివృాఎద్ధి కుంటపడిందన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ చలాన్ లు కట్టలేక ఆటోలు అమ్ముకున్నారని మండిపడ్డారు. కాబట్టి ఈ తెలంగాణ లో మీ కష్టాలను తీర్చడానికి కాంగ్రెస్ ఒక్క దిక్చూచి లాగా మీకు అండగా ఉంటుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆడ పిల్ల పెళ్లికి లక్ష రూపాయలు తులం బంగారం పెండ్లి పదిట్లో నే ఇస్తుంది అని తెలిపారు. విద్యార్థులకు 15% బడ్జెట్ లోనే కేటాయిస్తుంది అని అన్నారు. తప్పకుండ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి అని కోరారు. ఈ సందర్భంగా బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి అబ్దుల్ వారి టీమ్ తో సహా 25 మంది యూవ వికాస్ పథకానికి ఆకర్షితులమై స్వచ్చందంగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వెంకట్ రెడ్డి రమేష్ శ్రీనివాస్ మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఉసురు పోసుకున్న కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు : డా.సి.రోహిణ్ రెడ్డి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ పాలన హయాంలో సీఎం కేసీఆర్ నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ప్రజా సమస్యలను పట్టించుకోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని అంబర్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్ రెడ్డి ఆరోపించారు. శనివారం నల్లకుంట డివిజన్‌లో మాజీ కార్పొరేటర్లు గరిగంటి రమేష్, శ్రీదేవి, పులి జగన్ స్థానిక నేతలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పెద్ద మోసకారి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంలో ఘోరంగా విఫలం చెందారని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ప్రజాస్వామ్యం ఉందన్నారు. అదే బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే కేసీఆర్, , కేటీఆర్, లేదా హిమాన్షు ముఖ్యమంత్రి అవుతారని, అదే కాంగ్రెస్ పార్టీలో అయితే పార్టీ ఆదేశానుసారంగా ఎమ్మెల్యేలు అంతా కలిసి సీఎల్పీలో ఎవరిని ఎన్నుకుంటే వారే సీఎం అవుతారని తెలిపారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంది కనుకనే సీఎం అభ్యర్థులు ఎక్కువగా ఉన్నారని, అందులో ఎలాంటి తప్పు లేదన్నారు. అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, ప్రజలంతా బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. డిసెంబర్ 3న సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌ను ను వదిలి ఫాం హౌజ్‌కే పరిమితం కావడం ఖాయమని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రగతి భవన్ను ప్రజా ధర్బార్‌గా మారుస్తామని, తమ పార్టీ ప్రకటించిందని, 6 గ్యారంటీలతో అధికారం చేపట్టడం ఖాయమన్నారు.

## శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో ఎన్నో అభివృాఎద్ధి పనులు చేపట్టామని, రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలతో నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గాంధీ ఇంటింటి ప్రచారం చేశారు.స్థానికులతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి మరోసారి గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ ల సహకారంతో రూ. 9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృాఎద్ధి చేశామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని, ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్నికల ప్రచారంలో భాగంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్‌లు పార్టీలు నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అభివృద్ధి సంక్షేమం కోసం కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. డివిజన్ పరిధిలోని శక్తినగర్, రేడియో కాలనీ, ఆర్టీసి కాలనీలలో నాయకులు అజయ్ యాదవ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు.

## మర్రి శశిధర్ రెడ్డికి షేక్ షాజహాన్ ప్రచారం



సనత్ నగర్, మేజర్ న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మర్రి శశిధర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షాజహాన్ ప్రచారాన్ని నిర్వహించారు. మర్రి శశిధర్ రెడ్డి చదువుకున్న నాయకుడని సనత్ నగర్ నియోజకవర్గంలో ఆయనను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మర్రి శశిధర్ రెడ్డి గెలుపుతో సనత్ నగర్ నియోజకవర్గ మరింత అభివృాఎద్ధి చెందగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన నీరజ

## జనసేన గెలుపుకు కృషి చేస్తా



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ సంఘ సేవకురాలు నీరజ జనసేన పార్టీలో చేరారు. కూకట్పల్లి నియోజకవర్గం లో జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రచారానికి నీరజ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం ప్రగతి కోసం పనిచేసే జనసేన లో చేరినందుకు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే పార్టీ జనసేన మాత్రమేనని అన్నారు కూకట్ పల్లి లాంటి ప్రతిష్టాత్మక నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జనసేనకు కేటాయించడం అభినందనీయమన్నారు. జనసేన అభ్యర్థి గెలువు కోసం అన్ని వర్గాల ప్రజలు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని నీరజ కోరారు. కార్యక్రమంలో బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి-గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్;ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్ కి గౌడ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్ అన్నారు. శనివారం చంపాపేట్ డివిజన్‌లో ని మాధవ నగర్ కాలనీ బూత్ నంబర్ 431 మరియు 432 ఎనికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థిని మధు యాష్కీ గౌడ్ కి మద్దత్తుగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ఈ సారి ఎల్బీనగర్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గోపాల్ ముధిరాజ్, జంగయ్య గౌడ్, అనసూయ గౌడ్, లక్ష్మణ్ , కార్తీక్, దీపక్, సాయి కిరణ్ కృాఎష్ణ, అర్జున్, కిరణ్, రాహుల్ రావు, రఘు, ముఖేష్,మొదలగువారు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్



టేక్మాల్ సూర్యా మేజర్ న్యూస్ .మండల పరిధిలోని చంద్రు తండా అచ్చన్నపల్లి హస్తద్ మహమ్మద్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్ మహాశయులను కోరుతున్నానని అన్నారు అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాబోయే రోజుల్లో మరెన్నో మంచి పథకాలను ప్రజల్లోకి తీసుకొస్తుందని ఆయన అన్నారు మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ ను చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు టిఆర్ఎస్ పార్టీకి అందోల్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరుకుంటున్నాయి ఆ విషయం మర్చిపోవద్దని పనిచేసే అభ్యర్థిని గెలిపించుకొని మన గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప. ప్రధాన కార్యదర్శి అవినాష్ .సర్పంచులు. ఎంపీటీసీలు. వార్డ్ మెంబర్లు .కార్యకర్తలు .భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొని విజయవంతం చేశారు. అచ్చన్న పల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాకు ఏం పని చేయలేదని గ్రామస్తులు మా ఊరిలోకి రావద్దని అన్నారు టిఆర్ఎస్ కు ఓటు వేసే ప్రసక్తే లేదని ఎదురు తిరిగారు

# బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు అన్యాయం చేస్తుంది

: కాంగ్రెస్ మెదక్ జిల్లా చైర్మన్ మైనార్టీ షేక్ మజార్



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ .కెసిఆర్ సెక్యులర్ హోనే కా దావా కర్ రహే హై సచ్చాయి ఏహే కి అందర్ ఏ హై కి కెసిఆర్ నరేంద్ర మోడీ సే మిలేవే హై త్రిబుల్ తలాక్ బిల్ హై ప్రెసిడెంట్గా కా ఎలక్షన్ల హో వైస్ ప్రెసిడెంట్గా ఎలక్షన్ హోం హర్ బిల్క కా కెసిఆర్ నే నరేంద్ర మోడీ కా సాత్ దియా మనతో జూట మాటలు మాట్లాడుతున్న కెసిఆర్ ప్రభుత్వం తీరువ అన్యాయం చేసిందని మెదక్ డిస్టిక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ అన్నారు శనివారం టేక్మాల్ మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైనార్టీలకు పనేడు శాతం రిజర్వేషన్ ఇస్తానని హామీ ఇచ్చిన జూటా సీఎం కేసీఆర్ తొమ్మిది ఏళ్లగా పట్టించుకోవడం లేదన్నారు మైనార్టీ కార్పొరేషన్ లోన్స్ గ్రామానికి ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు వైయస్సార్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు ఇంద్రమ్మ పేరిట ప్రతి ఒకరికి ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం మైనార్టీ సోదరులకు మిారే భాయ్ జూటా కెసిఆర్ కు చోడ్దో నఫ్రత్ చూడు ప్యార్ వాలి పార్టీ కాంగ్రెస్ పార్టీ కా సాత్ దో పిలుపునిచ్చారు

# సిద్దిపేట బిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి

- కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ
- ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతాం..
- రైతు రుణమాఫీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం......
- బీసీ బందు దళిత బందు పేరుతో ఆ వర్గాలకు అన్యాయం చేశారు..
- మళ్లీ గెలిస్తే వారికి అహంకారం పెరుగుతుంది.



సిద్ధిపేట మేజర్ న్యూస్ ప్రతినిది ; సిద్దిపేట బిడ్డగా తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎల్లుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో గ్రామానికి వెళ్లిన ఏ తలుపు తట్టిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని ప్రజలు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బీసీ బందు దళిత బంధు పేరిట ఆ వర్గాలను మోసం చేసిందని, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులకు మాత్రమే ఆ పథకాలు అందాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే అధికారం ఇస్తే కేసీఆర్ కుటుంబం బాగుపడింది తప్ప ఏ వర్గానికి కూడా న్యాయం జరగలేదని అన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఓటు వేయొద్దని ఓటు వేసి బాధపడవద్దని అన్నారు. వారికి ఓటు వేస్తే మరింత అహంకారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి కలిముద్దీన్ వహాబ్ అస్మత్ హర్షద్ తదితరులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కమలం పువ్వు వైపు...

# మొగ్గు చూపుతున్న ప్రజలు



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలం పలు గ్రామాలలో ప్రజలు బిజెపి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిపించాలని సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్ గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు. గజ్వేల్ నుండి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బిసి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని గజ్వేల్ నుండి భారీ మెజారిటీతో ఈటల రాజేందర్ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మార్పు

- కవ్వంపల్లి సత్యనారాయణ
- కాంగ్రెస్ అధికారంలో రాగానే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని.బీఆర్ ఎస్ ప్రభుత్వ మార్పుతోనే రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షమైన జీవనం గడుపుతారని మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శనివారం మండల పరిధిలోని దాచారం,ముత్తన్నపేట,చీలాపూర్,చీలాపూర్ పల్లి గ్రామాల్లో కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తుందని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కవ్వంపల్లి సత్యనారాయణ అభ్యర్థించారు.ప్రచారంలో అయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కవ్వంపల్లికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,అయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొనారు.

### కాంగ్రెస్‌లోకి బోయినిపల్లి చందర్ రావు..

తోటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు సమన్వయ గ్రామాధ్యక్షుడు బోయినపల్లి చందర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద కవంపల్లి సత్యనారాయణ చందర్ రావుకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



# గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం



మర్కుక్ మేజర్ న్యూస్: నియంత పరిపాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించటం బిజెపితోనే సాధ్యమవుతుందని గోవా ఎమ్మెల్యే దయానంద్ సోపటే అన్నారు.శనివారం మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో గజ్వేల్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా బీజేపీ మర్కుక్ మండల ఎన్నికల ఇంచార్జి సింగం సత్తయ్య, మర్కుక్ అధ్యక్షులు రమేష్ గుప్తా ల అద్వర్యంలోఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### .బీఆర్ఎస్ నుండి బిజెపి చేరికలు

మండల కేంద్రమైన మర్కుక్ ఎంపీటీసీ,బిజెపి నాయకులు సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి ,సుర్వీ కృష్ణమూర్తి,సాయిరెడ్డి రాంరెడ్డి, ఆధ్వర్యంలో గజ్వేల్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో మర్కుక్ మాజీ సర్పంచ్ కర్రోళ్ల నర్సింలు, వార్డు సుధాకర్ లు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మొర్సు కిషోర్ రెడ్డి, ఇసుకంటి నర్సింలు, కర్రోళ్ల శ్రీనివాస్, యాదగిరి, మేకలకాడి చంద్రయ్య, జయరాజు, లక్ష్మీ నర్సయ్య, శంకర్, ముల్కలపల్లి శ్రీనివాస్ , తదితరులున్నారు.